GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 242 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం 02-03-2025 | పేజీలు : 3

## కనిపించిన నెలవంక నేటినుంచి రంజాన్ మాసం



**టి మీడియా, మార్చి 1, హైదరాబాద్ బ్యూరో :**

రంజాన్ పవిత్రమాసం ఆదివారం నుండి ప్రారంభమవనుంది. దేశంలోని అన్నీ ప్రాంతాల్లో నెలవంక శనివారం కనిపించడంతో రేపటి నుంచి ముస్లింలు ఉపవాస దీక్షలు చేపట్టనున్నారు. కాగా, రోజా పాటించే ముస్లింలు నమాజ్‌కు మొదటి ప్రాధాన్యతనిస్తారు. నమాజ్ కోసం అన్ని మసీదుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు సహర్ నుంచి ఇఫ్తార్ వరకు ఉపవాసదీక్షలు పాటిస్తారు. రోజుకు ఐదుపూటల నమాజు చేస్తారు. 'తరావీహ్' నమాజులో ఖురాన్ పఠనం చేస్తారు.

## ఖనిజాల అక్రమ తవ్వకాలపై...
# ఉక్కుపాదం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- కంట్రోల్ సెంటర్‌లో ఉన్నతస్థాయి సమీక్ష



**టి మీడియా, మార్చి 1, హైదరాబాద్ బ్యూరో :**

ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమని చెప్పారు. గనుల శాఖపై ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. గత నెల రోజులుగా తీసుకున్న చర్యలతో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడిన విధానాన్ని, పెరిగిన ఆదాయాన్ని అధికారులు సీఎం కి వివరించారు. ఈ సందర్భంగా ఇసుక రీచ్‌ల్లో తవ్వకాలు, రవాణా, వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక సరఫరాపై అధికారులకు ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులకు, పెద్ద పెద్ద నిర్మాణాలు చేపట్టే సంస్థలకు అవసరమైన ఇసుకను తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ నుంచే సరఫరా చేసేలా చూడాలన్నారు. సరైన ధరలకు ప్రభుత్వమే ఇసుక సరఫరా చేస్తే వినియోగదారులు అక్రమంగా సరఫరా చేసే వారిపై ఆధారపడరని అన్నారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోందన్నారు. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు.గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా సీఎం అధికారులను ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన విధానపరమైన నిర్ణయం త్వరగా తీసుకొని సమస్యను పరిష్కరించాలని చెప్పారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నఖనిజాల మైనర్ బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారు, టీజీఎండీసీ ఛైర్మన్ ఈరవత్రి అనీల్ గారు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్సీ
# తీన్మార్ మల్లన్న సస్పెండ్

**టి మీడియా, మార్చి 1, హైదరాబాద్ బ్యూరో :**



కులగణనను నివేదికను కాల్చడంతో పాటు పలు వర్గాలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్)పై కాంగ్రెస్ నాయకత్వం సస్పెన్షన్ వేటు వేసింది. తన వ్యాఖ్యలకు వివరణ ఇవ్వాల్సిందిగా గత నెల 6న కాంగ్రెస్ క్రమశిక్షణ తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పార్టీ నియమాలు పాటించాల్సిన అవసరం ఉందని షోకాజ్ నోటీసుల్లో గుర్తు చేసింది. ప్రభుత్వ కీలక విషయాలను పబ్లిక్‌గా మాట్లాడడం, అలాగే పలు వర్గాలపై అసభ్యకరమైన విధంగా వ్యాఖ్యలు చేయడం వంటి చర్యలను పార్టీ తప్పుగా ప్రస్తావించింది. తన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని క్రమశిక్షణా కమిటి కోరింది. అయితే పార్టీ షోకాజ్ నోటీసులకు తీన్మార్ మల్లన్న ఎలాంటి వివరణ ఇవ్వకపోవడంతో.. కాంగ్రెస్ పార్టీ ఆయనపై సస్పెన్షన్ వేటు వేసింది. ఈ మేరకు క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.మల్లన్న సస్పెన్షన్ ఎపిసోడ్‌పై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్పందించారు. ఎంతటి నాయకులైనా పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పార్టీ క్రమశిక్షణ ముందు కులమతాల ప్రస్తావన ఉండదన్నారు. మల్లన్నకు పార్టీ అన్ని విధాలుగా సహకరించింది. అయినా ఆయన పార్టీ లైన్ దాటారు. తీన్మార్ మల్లన్న విషయంలో ఏఐసీసీ నిర్ణయం తీసుకుందని.. రాహుల్ ఆదేశాలతోనే తీన్మార్ మల్లన్న సస్పెన్షన్ అయ్యారన్నారు. పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించేవారికి ఇదో హెచ్చరిక అని, భవిష్యత్‌లో ఎవరైనా పార్టీలైన్ దాటితే చర్యలు తప్పవని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యానించారు.

తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్ బాధ్యతలు తీసుకున్న కొన్ని గంటల్లోనే మల్లన్నపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం హాట్ టాపిక్‌గా మారింది. పార్టీ నిబంధనలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చే నాయకురాలిగా గుర్తింపు తెచ్చుకున్న మీనాక్షి నటరాజన్.. ఈ నిర్ణయంతో పార్టీ లైన్ దాటితే ఎవరినీ ఉపేక్షించబోమని సంకేతాలు ఇచ్చారనే చర్చ కాంగ్రెస్ వర్గాల్లో మొదలైంది.

# తిరిగితేనే ప్రజల బాధలు తెలుస్తాయి

## ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు

**టీ మీడియా, మార్చి 1,చిత్తూరు :**

సంపద ఎలా సృష్టించాలో అనేదానిపై నిత్యం ఆలోచిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. ఏసీ గదుల్లో కూర్చుంటే పేదల సమస్యలు, కష్టాలు తెలియవని, క్షేత్రస్థాయిలో తిరిగితేనే అధికారులకు ప్రజల బాధలు తెలుస్తాయని చెప్పారు. చిత్తూరు జిల్లా జీడీ నెల్లూరు పర్యటనలో భాగంగా అక్కడ నిర్వహించిన ప్రజావేదిక సభలో మాట్లాడారు.ఇప్పుడు ఎక్కడ చూసినా ప్రజల్లో ఆనందం కనిపిస్తోందని సీఎం చంద్రబాబు చంద్రబాబు అన్నారు. గత ఐదేళ్లపాటు జనం ఎన్నో బాధలు పడ్డారని, ఇప్పుడు 64 లక్షలమందికి పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. దివ్యాంగుల పింఛన్లను రూ.6 వేలకు పెంచామని, 8 లక్షల మంది దివ్యాంగులకు పింఛన్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. కిడ్నీ, తలసేమియా రోగులకు రూ.10 వేలు, తీవ్రవ్యాధులతో కదలలేని వారికి రూ.15 వేలు, ఏకంగా పింఛన్ల కోసం ఏటా రూ.33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు.కుటుంబ సంబంధాలకు, విలువలకు



మనదేశం ప్రపంచానికే ఆదర్శం. అనాథ పిల్లల బాగోగులు చూసుకునేందుకు కుటుంబసభ్యులు ముందుకు రావాలి. ఏసీ గదుల్లో కూర్చుంటే పేదల సమస్యలు, కష్టాలు తెలియవు.

**క్షేత్రస్థాయిలో తిరిగితేనే ప్రజల బాధలు తెలుస్తాయి.**

పింఛన్లు ఇంటికే వెళ్లి ఇవ్వాలని అధికారులకు చెప్పామన్న సీఎం, పేదల జీవితాల్లో వెలుగులు రావాలని అదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు. గత ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని, ప్రజలు వెంటనే తెలుసుకుని కూటమి ప్రభుత్వాన్ని తీసుకువచ్చారని చెప్పారు. గత ఐదేళ్లు చేసిన విధ్వంసం తనకే అర్థం కావడం లేదన్న చంద్రబాబు, ప్రతినెలా ఒకటో తేదీనే ఇంటికెళ్లి పింఛన్లు అందిస్తున్నాని తెలిపారు. చెప్పిన ప్రతి హామీ నిలబెట్టుకునేందుకు నిత్యం కృషి చేస్తున్నామన్నారు.ప్రతి పేదవాడి జీవితంలో ఆర్థిక స్వావలంబన రావాలన్న చంద్రబాబు, ప్రతి ఒక్కరూ తమ కాళ్లపై తాము నిలబడాలని అన్నారు. ప్రతి సేవా సెల్‌ఫోన్ ద్వారా అందించేందుకు శ్రీకారం చుట్టామని, డ్రోన్ ద్వారా ఎరువులు, పురుగుమందులు పిచికారీ చేస్తున్నారని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన ద్వారా పేదల జీవితాల్లో మార్పులు తెస్తామని చెప్పారు. సంపద ఎలా సృష్టించాలో అనేదానిపై నిత్యం ఆలోచిస్తున్నామన్న సీఎం, మేం వచ్చిన 9 నెలల్లోనే 12.9 శాతం వృద్ధిరేటు సాధించామని గుర్తు చేశారు.కేంద్రంతో కలిసి చేసే పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాం. మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి పనులు త్వరగా పూర్తయ్యేలా చూస్తున్నాం. నాగరిక ప్రపంచంలో పారిశుధ్యం చాలా అవసరం. మరో 2 నెలల్లో రోడ్లపై గుంతలు పూడ్చడం పూర్తవుతుంది. రద్దీ ప్రాంతాల్లో నాలుగు వరుసల్లో కొత్త రోడ్లు వేస్తున్నాం. ప్రజలు మెచ్చుకునే మెరుగైన పరిపాలన అందిస్తాం".

**జూన్‌లోగా డీఎస్సీ భర్తీ ప్రక్రియ పూర్తి**

జూన్‌లోగా డీఎస్సీ భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. అవసరమైనచోట్ల అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని, మీ భూముల పత్రాలపై రాజముద్ర ఉండాలని, నేతల ఫొటోలు కాదన్నారు. తల్లికి వందనం పేరుతో ఒక్కొక్కరికీ రూ.15 వేలు ఇస్తామని, ఎందరు పిల్లలుంటే అంతమందికి సాయం చేస్తామని ప్రకటించారు. పిల్లల ఖర్చుల బాధలు తగ్గించే బాధ్యత తాము తీసుకుంటామన్నారు. మే నెలలో తల్లికి వందనం ఇస్తామని, త్వరలోనే రైతులకు రూ.20 వేలు ఆర్థిక సాయం చేస్తామన్నారు. మత్స్యకార కుటుంబాలకు రూ.20 వేలు ఆర్థిక సాయం చేస్తామని తెలిపారు. ఆర్థిక సాయం చేసే వీలుంటేనే హామీ ఇస్తామని, లేకుంటే మాయమాటలు చెప్పనన్నారు.

ఇంట్లో, పొలంలో విద్యుదుత్పత్తి చేసే పరిస్థితికి రైతులు రావాలని పిలుపునిచ్చారు. రైతులంతా ఎలక్ట్రిక్ బైకులు, కార్లు, ట్రాక్టర్లే కొనాలని కోరారు. రైతులు తమ తెలివితేటలకు పదును పెట్టాలన్నారు. పీ-4 విధానంలో అట్టడుగున ఉన్నవారి జీవితాలు మారాలని, ఒకరోజు ఆకలి తీర్చడం కాదని, వారే కష్టపడి గౌరవంగా బతికేలా చూడాలని సూచించారు. ఇంటికొక పారిశ్రామికవేత్త తయారుకావాలని పిలుపునిచ్చారు. పేదల జీవితాల్లో మార్పులు తెచ్చే బాధ్యత తనదన్నారు. ఎన్టీఆర్ వైద్యసేవ కింద పేదలకు రూ.25 లక్షలు, మధ్యతరగతి ప్రజలకు రూ.రెండున్నర లక్షల ఆరోగ్య బీమా ఇస్తున్నామన్నారు.

## హామీలు అమలు చేయకుండా
# గాలిమాటలు
### సీఎం వ్యాఖ్యలపై స్పందించిన కేంద్రమంత్రి



**టి మీడియా, మార్చి 1, హైదరాబాద్ బ్యూరో ::**

సాక్షాత్తు ముఖ్యమంత్రి అబద్దాలు మాట్లాడినంత మాత్రాన రాష్ట్రంలో కాంగ్రెస్‌పై ఉన్న వ్యతిరేకత తగ్గదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆక్షేపించారు. సీఎం రేవంత్‌రెడ్డి తనపై చేసిన ఆరోపణను కిషన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి దిగజారుడు మాటలు మాట్లాడటం సరికాదని హితవు పలికారు.

**గాలిమాటలు సరికాదు**

రాష్ట్రంలో కేంద్ర పథకాలు సమర్థంగా అమలు చేయాలని సీఎంలకు ఎన్నో లేఖలు రాసినట్లు కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ముఖ్యమంత్రి గాలిమాటలు మాట్లాడటం సరికాదన్నారు. హైదరాబాద్ మెట్రో విస్తరణకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదానికే 10 నెలల పడితే మూడు నెలల్లో కేంద్రమంత్రి వర్గం ఎట్లా ఆమోదిస్తుందో రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. మతపరమైన రిజర్వేషన్లు తొలగించి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కలుపుతామనే మాటకు కట్టుబడి ఉన్నామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.అబద్దాలు చెప్పినంత మాత్రాన కాంగ్రెస్‌పై వ్యతిరేకత తగ్గదు. రాష్ట్రానికి కేంద్రం నిధులు ఇవ్వడంలో ఒక విధానం ఉంటుంది. రాష్ట్రంలో కేంద్రం చేపట్టిన రూ.10 లక్షల కోట్ల విలువైన పనులను ఇప్పటికే వివరించాం. నేను ఇతర కేంద్రమంత్రులను బెదిరించానని దిగజారుడు మాటలు మాట్లాడారు. సీఎంలతో సంబంధం లేకుండా రాష్ట్ర అభివృద్ధిని కోరుకునే వ్యక్తిని నేను. ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంది. హామీల అమలును పక్కకు పెట్టి బీజేపీపై ఆరోపణలు చేస్తున్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా గాలిమాటలు మాట్లాడటం సరికాదు"- కిషన్? రెడ్డి, కేంద్రమంత్రిప్రజలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి : హామీల అమలును పక్కకు పెట్టి బీజేపీపై ఆరోపణలు చేస్తున్నారని సీఎం రేవంత్? రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్? రెడ్డి విమర్శలు చేశారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్నారు ఏమైందో చెప్పాలని డిమాండ్ చేశారు. డిసెంబర్‌లోపు 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. ఏమైందని ప్రశ్నించారు. విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డులు ఏమయ్యాయన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్న పనుల ప్రతిపాదనలను సంబంధిత కేంద్రమంత్రులకు ఇచ్చానని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## భార్య వివాహేతర సంబంధానికి బలైపోయిన యువ డాక్టర్





# రూ.5 నాణేలతో బ్లేడ్ల తయారీ

- కొరత ఎదుర్కొంటున్న చిరు వ్యాపారులు

**టి మీడియా, మార్చి 1, జబల్పూర్ :**
మధ్యప్రదేశ్? జబల్పూర్‌లో రూ.5 నాణేలు దాదాపుగా కనుమరుగు అవుతున్నాయి. దీనివల్ల చిరు వ్యాపారులు చిల్లర సమస్య ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని దళారులు బ్లాక్?లో అధిక ధరలకు రూ.5 కాయిన్?లను విక్రయిస్తున్నారు. అసలు జబల్పూర్?లో రూ.5 నాణేల కొరతకు కారణాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.






**బ్లాక్‌లో 5-10శాతం ఎక్కువ ధర**

రూ.5 నాణేలు అందుబాటులో లేకపోవడం వల్ల చిరు వ్యాపారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జబల్పూర్?కు చెందిన పాలవ్యాపారం చేసే సావిత్రి గంగ్వాన్, మిగిలిన రూ.5కు బదులుగా రూ.1, రూ.2 నాణేలను తీసుకోవడానికి వినియోగదారులు ఇష్టపడటం లేదని తెలిపారు. బ్యాంకును అడిగినా వారు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు, చిల్లర లేక కస్టమర్లకు చాక్లెట్? ఇవ్వాల్సి వస్తుందని మందులు దుకాణం నడిపే గౌతమ్? సింఘై చెప్పాడు. ఈ కొరతను ఆసరాగా చేసుకుని దళారులు 5 నుంచి 10 శాతం ఎక్కువ ధరకు నాణేలను విక్రయిస్తున్నారు. చేసేదేమీ లేక కొందరు చిరు వ్యాపారుల ఎక్కువ ధరకు కాయిన్?లను కొనుగోలు చేయాల్సి వస్తోంది.

**కొరతకు కారణాలివే**

రిజర్వ్? బ్యాంక్? నుంచి రూ.5 నాణేల సరఫరా అవ్వకపోవడం కొరతకు కారణమవుతోంది. దీంతో పాటు రూ.5 నాణేలను బ్లేడ్? తయారు చేయడానికి వాడుతున్నారని స్థానికంగా చర్చ నడుస్తోంది. ఒక్క నాణెం లోహంతో ఐదు బ్లేడ్లు తయారు చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. నాణేలను కొనుగోలు చేసి ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారని అంటున్నారు. నాణేల కొరతపై జబల్పూర్?లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్? మేనేజర్?ను టి మీడియా వివరాలు అడిగింది. చాలా రోజులుగా ఆర్?బీఐ నుంచి నాణేలు సరఫరా కాలేదని తెలిపారు. చివరగా దీపావళికి ముందు జబల్పూర్‌కు రూ.5 కాయిన్?లు వచ్చాయని మేనేజర్ వెల్లడించారు. సరఫరా తక్కువగా ఉండటం వల్ల మార్కెట్‌లో కొరత ఉందని చెప్పారు. ఇదిలా ఉండగా, నాణేలను ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించినా, నాణేల లోహాన్ని కరిగించి ఇతర అవసరాల కోసం వాడినా, ఎవరైనా కరెన్సీని దాని వాస్తవ విలువ కంటే ఎక్కువకు కొనుగోలు చేసినా, విక్రయించినా చట్టవిరుద్ధమని బ్యాంకు అధికారులు చెబుతున్నారు.

# చికిత్సకు ఆధార్ అవసరం లేదు

- తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం

**టి మీడియా, మార్చి 1, హైదరాబాద్ బ్యూరో :**
రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందాలి అంటే ఆధార్ కార్డ్ తప్పనిసరిగా అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు శుక్రవారం(ఫిబ్రవరి28) నాడు తెలిపింది. ఆధార్ కేవలం స్థానికతను నిర్ధారించేందుకు మాత్రమే ప్రామాణికంగా తీసుకున్నామని వైద్య సేవలకు ఆధార్ కార్డు కచ్చితంగా కాదని తెలిపింది. ఆరోగ్యశ్రీ పథకం లో ఉచిత వైద్య సేవలు అందించటానికి మిగతా ఆసుపత్రులు ఆధార్ ను ప్రామాణికంగా తీసుకుంటున్నాయని అందులో భాగంగా ఫార్మాలిటీగా ఆధార్ స్థానికత నిర్ధారించడానికి అడుగుతున్నారు. తప్ప నిజానికి ప్రభుత్వాసుపత్రిలో వైద్య చికిత్సలకు ఆధార్ అవసరం లేదని ప్రభుత్వం తేల్చి తెలిపింది. నిమ్స్ వంటి ఆసుపత్రిలో నామమాత్రపు రుసుముతో ట్రీట్మెంట్ అందిస్తుంటారు ఆరోగ్యశ్రీ పథకం వర్తించటానికి స్థానికతను నిర్ధారించడానికి అక్కడ ఆధార్ అడుగుతున్నారు అని తెలిపింది. ఆధార్ లేకపోవడంతో స్థానికేతరులకు కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ పొందుతున్నందు వల్ల స్థానికులకు అవకాశం తగ్గే పరిస్థితి ఉండటంతో ఆధార్ ను కేవలం స్థానికతమ నిర్ధారించేందుకు మాత్రమే ఉపయోగిస్తున్నామని ఆధార్ లేనంత మాత్రాన ట్రీట్మెంట్ జరుగుతుందో లేదో అనడంలో వాస్తవం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. హైదరాబాద్ కి చెందిన అబ్బాయి శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి ప్రభుత్వ ఆస్పత్రి వైద్య సేవలకు ఆధార్ తప్పనిసరి అవసరమా అంటూ ప్రజా ప్రయోజనం వేయడంతో కోర్టు దినిపై విచారణ చేపట్టింది. అయితే గ్రామీణ ప్రమీల అని మహిళకు ఆధార్ లేనందువల్ల ఆస్పత్రిలో చేయాల్సిన వైద్య సేవలు నిరాకరించారని సోషల్ మీడియాలో వచ్చిన కథనాలపై స్పందిస్తూ ప్రమీలతో పాటు మరో వంద మందికి ఆధార్ లేకున్నా వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం తరపు వాదనలో వినిపించింది. ఉత్తమ వ్యవహారాన్ని పరిశీలించిన ధర్మాసనం అంశంపై ఎటువంటి ఎంక్వయిరీ అవసరం లేదని కేస్ ను క్లోజ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.



# మాజీ ఎమ్మెల్యే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

- అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్



**టీ మీడియా, మార్చి 1,వనపర్తి బ్యూరో :**
వనపర్తిలో చదువుకున్న సీఎం రేవంత్ రెడ్డి కి స్వాగతం సుస్వాగతం. అలాగే నాలుగు సంవత్సరాలుగా అఖిలపక్ష ఐక్యవేదిక పోరాటాన్ని స్వాగతించి, ప్రారంభం చేస్తున్న నూతన భవనాలకు బీసీ ఎమ్మెల్యేల పేర్లు పెట్టడం స్వాగతిస్తున్నాం. అలాగే జయరాములు విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్న అఖిలపక్ష ఐక్యవేదిక .గత నాలుగు సంవత్సరాలుగా అఖిలపక్ష ఐక్యవేదిక బీసీ ఎమ్మెల్యేల విగ్రహాల గురించి, వారి చేసిన సేవల గురించి పోరాటం చేస్తే, ఫలితంగా రేపు వనపర్తికి రాబోతున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభం చేస్తున్న సమీకృత రెసిడెన్షియల్ భవనాలకు జయ రాములు పేరు, 500 పడకల ఆసుపత్రికి డాక్టర్ బాలకృష్ణయ్య పేరు పెట్టడం స్వాగతిస్తున్నాము. ఎమ్మెల్యే మెగా రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాము. అయితే మేము నాలుగు సంవత్సరాలుగా ముగ్గురు బీసీ ఎమ్మెల్యేల విగ్రహాల గురించి పోరాటం చేసాము. దాంట్లో డాక్టర్ బాలకిష్టయ్య విగ్రహాన్ని పెట్టడం జరిగింది. జయరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని విన్నవించు కుంటున్నాము. మున్సిపల్ కౌన్సిల్లో తీర్మానం కూడా చేయించాము. కనుక వీటిపై శ్రద్ధ వహించి టౌన్ హాల్లో జయ రాములు విగ్రహాన్ని పెట్టి , టౌన్ హాల్ కూడా జయరాములు పేరు మీదుగా ఓపెన్ చేయాలని కోరారు. గతంలో కేంద్రమంత్రి జయపాల్ రెడ్డి జయరాములు పేరు మీద పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్ ను ఓపెన్ చేశారు. ఇప్పుడు వారి పేరు తూడ్చి వేశారు. దాన్ని కూడా పునరుద్దరించాలి. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర నాయకులు శంకర్, సీనియర్ నాయకులు బాలు, బీసీ నాయకులు గౌని గాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, శ్రీనివాసులు, పాషా పాల్గొన్నారు.

# పిట్ట కొంచెం మేధస్సు అమోఘం



**టీ మీడియా, మార్చి 1, మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ కు చెందిన భూమేష్, శ్రావ్యల కుమారుడు ఇషాన్ భూమేష్ సంవత్సరం వయసులోనే ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం పొంది ఔరా అనిపించగా, శనివారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధర్బంగా 26 ప్రపంచ దేశాల జాతీయ పతాకాలు, 26 రకాల పక్షులు, 18 రకాల పండ్లు, 22 రకాల కూరగాయలు, 11 రంగులు, 27 రకాల జంతువులు, 21 రకాల వాహనాల గుర్తింపుతో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ప్రతిభ కనబరిచిన చిన్నారి ఇషాన్ భూమేష్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అభినందించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ కలలను పిల్లలపై రుద్దకుండా, పిల్లలలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించినట్లయితే వారు విశేష ప్రతిభ కనబరచడంతో పాటు ఎన్నో అద్భుతాలను సృష్టిస్తారన్నారు.




## నేరాల నియంత్రణలో జాగిలాల పాత్ర కీలకం

- పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్

**టీ మీడియా,మార్చి 1,గోదావరిఖని :**
నేరాల నియంత్రణలో, నార్కోటిక్,ఎక్స్ప్లోసివ్ గుర్తింపు లో పోలీస్ జాగిలాల పాత్ర చాలా కీలకమని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీ లో ఏడాది పాటు శిక్షణ పొందిన 24వ బ్యాచ్‌కి చెందిన జాగిలాలు పాసింగ్ అవుట్ (పాసింగ్ అవుట్ పరడ్) పూర్తి చేసుకొని మూడు జాగిలాలు అందులో మూడు డాగ్స్ నార్కొటిక్ డాగ్ (జెస్సి) గంజాయి,మత్తు పదార్థాల గుర్తింపు లో,స్నిపర్ డాగ్ (రైడర్) ఎక్స్ ప్లోజివ్ గుర్తింపు లో,ట్రాకర్ డాగ్ (ట్రైసన్) వివిధ రకాల నేరాలకు పాల్పడిన నిందితులను గుర్తించడం లో సంవత్సరకాలం శిక్షణ పొంది కమిషనరేట్ కు రావడం జరిగింది. డాగ్స్, డాగ్స్ హాండ్లర్స్ శనివారం సీపీ ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ...నేరాల నియంత్రణలో పోలీసులకు జాగిలాలు ఎంతో సహకరిస్తాయని అన్నారు. .ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు,ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్,ఆర్ ఐ లు వామనమూర్తి, శ్రీనివాస్, మల్లేశం, సంపత్, సిసి హరిష్ పాల్గొన్నారు.



## ఘనంగా ఎంఐఎం ఆవిర్భావ దినోత్సవం

**టీ మీడియా, మార్చి 1, వనపర్తి బ్యూరో :**
పట్టణ కేంద్రంలో ఏఐఎంఐఎం పార్టీ 67వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ తో ఎంఐఎం పార్టీ కార్యాలయం చేరుకొని ఎంఐఎం పార్టీ జెండా ఆవిష్కరించిన పెబ్బేరు మండల ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు ఎం.డి అఫ్రోజ్ .అఫ్రోజ్ మాట్లాడుతూ ఎంఐఎం పార్టీ కులమత అతీతంగా అని వర్గాల సమస్యల పై పోరాడుతుంది, ప్రజలకు ఎల్లవేళలా సమస్యల పై అందుబాటులో ఉంటాడమని తెలియజేశారు. రాబోయే స్థానిక జడ్పీటిసి మున్సిపల్ ఎలక్షన్ లో ఎంఐఎం పార్టీ భారీలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయరాజ్, ఎంఐఎం పార్టీ జనరల్ సెక్రెటరీ అమెర్, జాయింట్ సెక్రటరీ మస్తాన్, సలాం, హాజీ, ఆవేజ్, మధు, అఫ్రోజ్, ఫెరోజ్, షకీర్, ఎంఐఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్దెర గ్యారెంటీలతో పూర్తిగా వైఫల్యం

- బీజేపీ జిల్లా అధ్యక్షులు డి.నారాయణ



**టీ మీడియా, మార్చి 1, వనపర్తి బ్యూరో :**
ఇద్దరు ఎంపీలతో ప్రారంభమైన బీజేపీ నేడు 243 లోక్ సభ 97 రాజ్యసభ సభ్యులు 20 రాష్ట్రాలలో అధికారంలో ఉంది. అసంపూర్తి రోడ్ల విస్తరణ, నష్టపోయిన భాదితులకు పరిహారం, డబుల్ బెడ్ రూమ్ కాలనీల్లో కనీస సదుపాయాలు కల్పించండి, మంచినీటి ఎద్దడిపై దృష్టి పెట్టండి అని బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధికార ప్రతినిధి , జిల్లా మీడియా ఇంచార్జీ పెద్దిరాజు ఆద్వర్యంలో శనివారం పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది. బీజేపీ జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ రెండు సీట్లతో ప్రారంభమైన బీజేపీ నేడు 20 రాష్ట్రాలలో అధికారంలో ఉందని శాసనమండలి ఎన్నికలలో 3 సిట్లు బిజెపి గెలుస్తుందని బిజెపి ఎక్కడుందని ప్రశ్నించిన చిన్నారెడ్డికి భవిష్యత్తులో బిజెపి ఎక్కడుందో తెలుస్తుందని తెలియజేశారు. ప్రారంభోత్సవం చేసిన పనులు పూర్తి చేసే వినియోగంలోకి తీసుకువచ్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిజెపి వెంటాడుతుందని హెచ్చరించారు. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ జిల్లా కేంద్రంలో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల విస్తరణను పూర్తి చేసి డివైడర్లను నియమించాలని నిర్మించాలని రోడ్ల విస్తరణలో ఆస్తులు కోల్పోయిన బాధితులకు డబల్ బెడ్రూమ్ పేరిట పేట ఇచ్చిన ఇళ్లల్లో కాలనీలకు కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని రోడ్ల విస్తరణలో కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం ఇంకా పూర్తిగా అందజేయ లేదని పట్టణంలో ఎండాకాలం ప్రారంభానికి ముందే నీటి ఎద్దడి నెలకొందని వీటన్నిటి మీద వీటి పైన కూడా అధికార పార్టీ నాయకులు దృష్టి పెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని లేనిపక్షంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజా కోర్టులో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదని హెచ్చరించారు. పాత్రికేయ సమావేశంలో, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు బందారు కుమారస్వామి, ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి , జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం...కోలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, మార్చి 1, మేడ్చల్ :**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జర్నలిస్ట్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, ప్రగతి నగర్ పరిధిలోని శిల్ప పారడైస్ కల్చర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు పలు కాలనీ అభివృద్ధి కొరకు బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డిని కలిసి సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. పలు వినతులు స్వీకరించిన హన్మంతన్న వాటి పరిష్కారం కోసం, ఆయా కాలనీల అభివృద్ధి కోసం పై అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు .

# ప్రార్ధన మందిరాలవద్ద పకడ్బందీగా ఏర్పాట్లు

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




**టీ మీడియా, మార్చి 1, మేడ్చల్ :**
పవిత్ర రంజాన్ మాసం ప్రారంభాన్ని పురస్కరించుకుని ఈరోజు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ డివిజన్లు, కార్పొరేషన్, మున్సిపాలిటీలలోని వివిధ ప్రాంతాలలో గల మసీదులు, ఈద్గాల వద్ద మౌలిక వసతుల కల్పనపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు వివిధ విభాగాల ఉన్నతాధికారులు, మత పెద్దలు, మసీదు కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలోని అన్ని మసీదులు, ఈద్గాలు, ఇతర ప్రార్థన మందిరాల వద్ద పారిశుద్ధ నిర్వహణ, మంచినీటి సౌకర్యం, అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాను చేపట్టి ఎటువంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తిచేయాలన్నారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా నియోజకవర్గంలోని మసీదుల వద్ద ఏవైనా పనులు మిగిలిపోయినట్లైతే యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, జంట సర్కిళ్ల ఉప కమిషనర్లు మల్లారెడ్డి, నరసింహ, ఈఈ కిష్టప్ప, లక్ష్మీ గణేష్, వివిధ విభాగాల అధికారులు, ముస్లిం మత పెద్దలు, పలు డివిజన్ల అధ్యక్షులు, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నాయకులను కలిసిన మాజీ ఎమ్మెల్యే

**టీ మీడియా, మార్చి 1, మేడ్చల్ :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం వర్గంలోని పలు డివిజన్ నాయకులు,ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూనియోజకవర్గంలో అన్ని డివిజన్ల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రజా సంక్షేమం పట్ల మన ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, నాయకులు,సంక్షేమ సంఘాలనాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## ఎత్తిపోతల పథకం మంజూరు

- డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**టీ మీడియా, మార్చి 1, వనపర్తి బ్యూరో :**
వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలోని ఆరు గ్రామాలు, 13 గిరిజన తాండాల్లోని దాదాపు నాలుగు వేల ఎకరాలకు సాగు నీరు అందించే కాశీంనగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి తెలిపారు. దీనితో ఆదివారం సర్వే పనులకు ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని చిన్నారెడ్డి అన్నారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద కాశిం నగర్, జయన్న తిరుమలాపురం, మున్ననూరు, అప్పాయిపల్లి, దత్తయిపల్లి, అంజనగిరి గ్రామాలతోపాటు మరో 13 గిరిజన తాండాలకు నాలుగు వేల ఎకరాలకు సాగు నీరు అందించే లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు ఇచ్చిందని చిన్నారెడ్డి గారు పేర్కొన్నారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ సహా ఇతర ప్రతిపాదిత నీటి వనరులకు ఈ ప్రాంతం ఎత్తుగా ఉండటం వల్ల కాశిం నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేశారని చిన్నారెడ్డి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా చివరి ఆయకట్టుకు సాగు నీరు రాక ఇబ్బందులు పడుతున్న రైతులకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పిందని చిన్నారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కాశిం నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఇరిగేషన్ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి కి చిన్నారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం వనపర్తిలో జరుగనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభకు రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని చిన్నారెడ్డి కోరారు.

## ఘనంగా ఎంఐఎం వ్యవస్థాపక ధీనోత్యవం

- పట్టణ అధ్యక్షుడు ఎండి ఖదీర్ ఖాన్



**టీ మీడియా, మార్చి 1, వనపర్తి బ్యూరో :**
కొత్తకోట పట్టణంలోని మదీనా నగర్ చౌక్ లో ఎంఐఎం పార్టీ వ్యవస్థాపక 67వ దినోత్సవం ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట పట్టణ అధ్యక్షుడు ఎండి ఖదీర్ ఖాన్ ఆధ్వర్యంలో ఎంఐఎం జిల్లా అధ్యక్షులు ఎండి రహీం జెండా ఆవిష్కరించి పార్టీ నాయకులు , కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపినారు. ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఖదీర్ ఖాన్, మండల సెక్రెటరీ ఖలిక్ , జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ సయ్యద్ నవీద్, ఎంఐఎం సీనియర్ నాయకులు పైసల్ ,నజరా, ఖయ్యూం, కరీం, అరీఫ్, మొబైల్స్ రిపేర్ ఖయ్యూం,సైఫ్ అలీ ఖాన్,మసూం,సాధిక్, పాల్గొన్నారు.

# శిక్షణ కార్యక్రమం పాల్గొన్న జిల్లా కలెక్టర్




**టీ మీడియా,మార్చి 1,పెద్దపల్లి :**
విధులను పారదర్శకంగా నిర్వహిస్తూ మన పరిధిలోని వార్డులను మోడల్ వార్డులుగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం ఎన్టిపిసి లోని మిలీనియం ఆడిటోరియం లో నూతనంగా గ్రూప్ 4 ద్వారా ఎంపికైన వార్డ్ అధికారులు జూనియర్ అసిస్టెంట్లు,జూనియర్ అకౌంట్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...తెలంగాణ మున్సిపల్ చట్టం పై నూతనంగా ఎంపికైన వార్డు అధికారులు,ఇతర గ్రూప్ 4 ఉద్యోగులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వార్డులో పారిశుధ్య పనులను ప్రతి రోజు పర్యవేక్షించాలని, వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ,వీధి దీపాలు,త్రాగు నీటి సరఫరా,వివిధ రకాల సేవలు ప్రజలకు త్వరితగతిన అందేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణంలో గ్రీనరీ పెరిగేందుకు అవసరమైన చర్యలు పటిష్టంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పబ్లిక్ ప్లేసెస్ లో పారిశుధ్యం పకడ్బందీగా ఉండేలా చూడాలని, రోడ్లపై ఎక్కడ చెత్త ప్లాస్టిక్ ఉండకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ తెలిపారు. వార్డులలో చేపట్టే అభివృద్ధి పనులలో నాణ్యత తగ్గకుండా పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# చైర్మెన్‌లకు పాలాభిషేకం




**టీ మీడియా 01:ఎండపల్లి,**
మండలం రాజారాంపల్లి గ్రామంలోని వివేకానంద కూడలి వద్ద తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాలువ సుజాత,మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ లకు తెలంగాణ నిరుపేద ఆర్యా వైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సముద్రాల రమేష్ గుప్తా ఆధ్వర్యంలో ఆర్యా వైష్యులు పాలాభిషేకం చేశారు. అనంతరం పండ్లు స్వీట్లు పంపిణీ చేసి.నిరుపేద కుటుంబం అయిన ఈగం లావణ్య రాజేందర్ కుటుంబానికి 25 కిలోల బియ్యం,వేయి రూపాయల నగదు అందజేశారు.ఆ ఆర్యవైశ్య ముద్దుబిడ్డలు కాలువ సుజాత,దామోదర్ ల సహకారంతో పేద వైశ్యులకి హైదరాబాదులోని ఉప్పల్ బాగాయతులో ఐదు ఎకరాల భూమి సుమారు 100 కోట్ల పైన విలువచేసే భూమిని పేద వైశ్యుల కు చెందాలని వారు చేసిన కృషి అభినందనీయమన్నారు. ఈ భూమిలో పేద వైశ్యులకు ఉపయోగపడే విద్యా, వైద్యం , ఉపాధి అందించే విధంగా చూడాలని, ఈ భూమి విషయంలో చైర్మెన్ సుజాత పేద వైశ్యుల తరఫున ముందుండి పోరాడాలని , అలాగే ఆర్య వైశ్య కార్పొరేషన్ కి నిధులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పరిచినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. .ఈ కార్యక్రమంలో యాంసాని రమేష్ గుప్త, రాయంచు సదాశివ్,కటకం భాస్కర్ , రవి కిరణ్ ,గుంత సంతోష్ ,సిరంగి లక్ష్మణ్ ,చెట్ల మునీందర్, ముత్యం శ్రీనివాస్, కాసం చంద్రశేఖర్, ఈగం లావణ్య, రాజేందర్, ఇరుకుల్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు



- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**టీ మీడియా, మార్చి 1, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారిక పర్యటనకు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. బందోబస్తు విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుండి బందోబస్తుకు వచ్చిన అధికారులకు, సిబ్బందికి జిల్లా కేంద్రంలోని నాగవరం ఇందూ గార్డెన్ పంక్షన్ హాలులో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పోలీసు అధికారులు పటిష్టమైన బందోబస్తు గురించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సీఎం వెంకటేశ్వర స్వామి దేవాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల , ప్రభుత్వ హాస్పిటల్, కోర్టు కాంప్లెక్స్, ఐటి టవర్స్, జడ్పీహెచ్ఎస్ పాఠశాల కళాశాల, పెద్దమందడి రోడ్డు వివిధ శంకుస్థాపనలు, బహిరంగసభ సందర్భంగా ఎక్కడ ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరగిన, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించినా కఠిన చర్యలు తప్పవని ఆయన పోలీసు అధికారులను హెచ్చరించారు. మొత్తం బందోబస్తును 07 సెక్టార్లుగా విభజించడం జరిగిందని వివరించారు. ఎస్పీలు -04,అడిషనల్ ఎస్పీలు-04 డిఎస్పీలు-08,సిఐలు - 21,ఎస్సైలు - 68,ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్స్ - 140 కానిస్టేబుళు -420, మహిళ కానిస్టేబుల్స్/ మహిళ హోంగార్డు- 250 స్పెషల్ పార్టీస్/రోప్ పార్టీస్/బీడీ టీమ్స్/డాగ్ స్క్వాడ్/ సెక్యూరిటీ వింగ్, మఫ్టీ పార్టీలు పోలీసు సిబ్బంది మొత్తం 1000 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు. రేపు ఉదయం 8:00 గంటలకు పోలీసు అధికారులు, సిబ్బంది నీట్ యూనిఫామ్ లో కేటాయించబడిన డ్యూటీలో హాజరుగా ఉండాలని సూచించారు. వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటున్న నందున అందరితో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని సిబ్బందికి, అధికారులకు సూచించారు. అధికారులతో సమన్వయంతో కలిసి విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. బహిరంగ సభకు వచ్చే విఐపిలకు ప్రజాప్రతినిధులకు పబ్లిక్ పబ్లిక్ ఆర్టీసీ బస్సు డిపో ఓల్డ్ మార్కెట్ యార్డ్ లో పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో వనపర్తి డిసిఆర్బి డీఎస్పీ , ఉమామహేశ్వరరావు వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, వనపర్తి సిఐ, కృష్ణ,కొత్తకోట సిఐ, రాంబాబు, ఆత్మకూరు సిఐ, శివకుమార్ వివిధ జిల్లాల డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోసాని గుండెనొప్పి డ్రామా

- రైల్వేకోడూరు సీఐ



**టీ మీడియా, మార్చి 1,రైల్వేకోడూరు :**
ఛాతి నొప్పి అంటూ హడావుడి చేసిన పోసాని కృష్ణమురళి తీరుపై పోలీసులు ఆగ్రహంగా ఉన్నారు. తనకు గుండె జబ్బు ఉందని దానికి టాబ్లెట్లు వాడుతున్నట్లుగా చెబుతున్న ఆయన హఠాత్తుగా సెల్ లో తనకు ఛాతి నొప్పిగా ఉందని విలవిల్లాడారు. నిజమే అనుకుని పోలీసులు ఆయనను ముందుగా రాజంపేట సబ్ జైలు నుంచి ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి ఎందుకైనా మంచిదని కడప రిమ్స్ తీసుకెళ్లి టెస్టులు చేయించారు. అయితే అంతా నార్మల్ గానే ఉందని తేలింది. దీంతో పోసాని డ్రామాలాడారని పోలీసులు మండిపడ్డారు. రాజంపేట సబ్ జైల్లో పోసాని చాతీ నొప్పి అంటూ తెలిపాడని.. వెంటనే రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించామన్నారని రైల్వే కోడూరు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. రాజంపేట నుంచి కడప రిమ్స్ కు తరలించి మరోసారి మైరుగైన చికిత్స అందించామన్నారు. పోసానికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవు..పోసాని డ్రామా ఆడుతున్నాడని .. ఈసిజి తో పాటు రక్త పరీక్షలు నిర్వహించామన్నర్నా. రిమ్స్ లో వైద్య పరీక్షలు అనంతరం మళ్ళీ రాజంపేట సబ్ జైలుకు తరలిస్తామని ప్రకటించారు. కస్టడీకి ఇస్తారేమోనన్న భయంతో బెయిల్ వచ్చేలా చేయడానికి పోసాని తనకు ఉన్న యాక్టింగ్ టాలెంట్ ను పోలీసుల వద్ద చూపిస్తున్నట్లుగా తెలుస్తోందిం. వైసీపీ తరపున వచ్చిన లాయర్లు కూడా అలాంటి సలహాలు ఇచ్చి ఉంటారని..అందుకే ఆయన ఇలా ప్రవర్తిస్తున్నాడని భావిస్తున్నారు. ఆరోగ్య సమస్యలు లేకపోయినా ఉన్నట్లుగా వ్యవహరిస్తున్న ఆయనకు పూర్తి స్థాయి పరీక్షలతోనే చెక్ పెట్టాలని పోలీసులు భావిస్తున్నారు.



## మల్లన్న సస్పెన్షన్‌ను ఖండన

**టీ మీడియా మర్చి 1,:పెగడపల్లి:**
తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను పార్టీ నుంచి సస్పెండ్ చేయడాన్ని బీసీ సంఘాలు తీవ్రంగా ఖండించాయి. మండలం లోని బి సి సంఘం నాయకులు బండారి బిరయ్య మాట్లాడుతూ. బీసీల హక్కుల కోసం పోరాడే గొంతుకను మూయించేందుకు కుట్ర పన్నిందని బీసీ వర్గాలకు న్యాయం జరిగేలా నిరంతరం పోరాడుతున్నా మల్లన్నని , పార్టీ నుండి సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచినట్లేనని మండిపడ్డారు. తీన్మార్ మల్లన్నకు బీసీ సంఘాలు పూర్తిగా మద్దతు ఉంటుందని, మల్లన్నను పార్టీ నుంచి తొలగించడం వెనుక గల అసలు ఉద్దేశం ఏమిటో కాంగ్రెస్ నేతలు బహిరంగంగా చెప్పాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతామని బీసీ సంఘ నాయకులు బండారి బీరయ్య. చిన్నం తిరుపతి. తదితరులు అన్నారు.



## సింపోజియంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**టీ మీడియా, మార్చి 1, మేడ్చల్:**
గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మ గూడ లోని మల్లారెడ్డి కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్స్ అడిటోరియం లో జరిగిన ఫ్యూచర్ శాస్త్ర 2025(నేషనల్ లెవెల్ టెక్నికల్ సింపొజియం) కార్యక్రమంలో చామకూర మల్లారెడ్డి మాజీ మంత్రివర్యులు మేడ్చల్ నియోజకవర్గం పాల్గొన్నారు శాసనసభ్యులు అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన టెక్నికల్ స్టాల్స్ ను సందర్శించారు.

## ఉచిత మెడికల్ క్యాంపు

- ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్



**టీ మీడియా, మార్చి 1,మేడ్చల్:**
125 డివిజన్ గాజులరామారంలో గల చంద్రగిరి నగర్ చౌరస్తాలో ఉదయము 9గంటలనుండి ప్రారంభమయే ఉచితమెడికల్క్యాంపుని ప్రతిఒక్కరు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుకోవడం జరుగుతున్నది . ఈ క్యాంపులో ఆర్థోపెడిక్ డాక్టర్స్, గైనకాలజిస్ట్ డాక్టర్స్ ,జనరల్ మెడిసిన్ డాక్టర్స్ అందుబాటులో ఉంటారు. అదేవిధంగా ఈసీజీ , షుగర్ టెస్ట్ . బిపి మొదలైనవి ఉచితంగా చెక్ చేయబడును కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న వలసిందిగా కోరుకుంటున్నాను .

## అమరులకు ఘన నివాళులు

**టీ మీడియా మార్చి1, ఆత్మకూరు:**



వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎస్సి ఏ బి సి డి వర్గీకరణ పోరాటంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షుడు దండు శీను ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు డిఆర్ కృష్ణ మాదిగ. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెస్పి వనపర్తి జిల్లా అధ్యక్షులు అజ్జపాగ లక్ష్మణ్ మాదిగప్రధాన కార్యదర్శిఎనుముల సోంబాబు,అజ్జపాగా మాసన్న, ఎనుముల కిషోర్ కుమార్బాబు జగ్జీవన్ రావ్ కమిటీ అధ్యక్షుడు ,టి జానకి రాములు,గాలి పంపు శ్రీనివాసులు,రాము, దండు రవి, రిక్షా శీను, పట్నం కురుమూర్తి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు.



## మల్లన్న కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి

**టీ మీడియా, మార్చి 1, మేడ్చల్:**
గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో మల్లన్న కల్యాణమహొత్సవ కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా చామకూర మల్లారెడ్డి మాజీ మంత్రివర్యులు మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు పాల్గొన్నారు స్వామి వారిని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు.



## రాజ్యాంగ రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**టీ మీడియా, మార్చి 1, మేడ్చల్:**
భారత రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం 129 - సూరారం డివిజన్ సాయిబాబా నగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ భవన్లో జై భీమ్ మహాసేన ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై భారత రాజ్యాంగం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే నేడు స్వతంత్ర భారతావనిలో ప్రతి ఒక్కరూ తమ హక్కులను సాధించుకోగలుగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, రావుల శేషగిరి, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, టిఆర్ఎస్ ఏంఏ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి,జై భీమ్ మహాసేన రాష్ట్ర అధ్యక్షులు గట్టు అశోక్, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, మహాసేన సభ్యులు డాక్టర్ అవిజే జేమ్స్, అమర్ బాబు, ఆర్. సిద్దయ్య, మద్దెల సత్యనారాయణ, ఐలయ్య గౌడ్, జె. బాలరాజ్, దానయ్య, మన్నె సత్తయ్య, బాలస్వామి, యేసు రత్నం, యాదయ్య, బాలస్వామి, రాములు, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలను ప్రారంభించిన సిఐ

**టీ మీడియా మార్చ్1,ఎండపల్లి:**



కొత్తపేట గ్రామంలో ని మార్కండేయ స్వామి ఆలయంలో ఆలయ భద్రత కోసం సీసీ కెమెరాలను ధర్మపురి సిఐ నరసింహ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో ను గుడి లోను ప్రార్ధన మందిరాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారని, జగిత్యాల డిఎస్పి రఘు చందర్ సూచనలతో సి సి కెమెరాలను అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ భద్రతపరంగా గ్రామాన్ని సురక్షితంగా ఉంచడానికి, దేవాలయాల్లో కూడా ఎలాంటి అవాంఛనీయక సంఘటనలు జరగకుండా ఉండడానికి ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా అందరూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ఎస్సై ఆర్.ఉమ సాగర్, కానిస్టేబుల్ అదిల్,విగ్రహ దాత జీరెడ్డి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటులో సహకరించిన ఆలయ కమిటీ చైర్మన్ పురుషోత్తంకు కమిటీ సభ్యులకు సిఐ అభినందనలు తెలిపారు.

## సీతారాముల కళ్యాణం కుగోటి తలంబ్రాలు

**టీ మీడియా,మార్చి 1,గోదావరిఖని :**



ఎన్ టి పి సి అన్నపూర్ణ కాలనీకి చెందిన శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులకు శనివారం భద్రాచలం నుండి శ్రీ రాముని తలంబ్రాలు రామదాసు తిరుపతి అందజేశారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ కాలానికి చెందిన సీతారామ సేవా సమితి సభ్యురాలు గోలివాడ చంద్రకళ,కంది సుజాత శ్రీరాముని తలంబ్రాలను అనురాధ మేడం,శారద మేడం కు అందజేశారు. కోటి తలంబ్రాలను గోటితో ఒలిసి తిరిగి భద్రాచలం సీతారాముల కళ్యాణం రోజు పంపించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

- మానవసేవయే -మాధవ సేవ -వాకిటి శ్రీధర్

**టీ మీడియా, మార్చి 1, వనపర్తి బ్యూరో :**




వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన కొండూరు ప్రభాకర్ 9 వ వర్ధంతి సందర్భంగా ధ్యానం ప్రవీణ్ 71 వ సారి యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి , ప్రేమ్ నాథ్ రెడ్డి హాజరు అయ్యి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ ధ్యానం ప్రవీణ్ కుటుంబాన్నికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపి రక్తదానం మహాదానం. ప్రతిరోజు ఎంతోమంది గర్భిణి స్త్రీలు, తల సేమియా, డయాలసిస్, క్యాన్సర్ రకరకాల కారణాల వల్ల బ్లడ్ దొరకక చాలా అవస్థలు పడుతున్నారు. ఇలాంటి నేపథ్యంలో లో ధ్యానం ప్రవీణ్ 71 వ సారి యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం చేయడం చాలా గొప్ప విషయమని తెలిపారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు మాట్లాడుతూ ధ్యానం ప్రవీణ్ కుమారుడు ధ్యానం గౌతమ్ ని ప్రత్యేకంగా అభినందించి ఆరోగ్యవంతమైన యువతి యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్,ప్రేమ్ నాథ్ రెడ్డి, యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గొబ్బూరు నవీన్,రాయన్న, సురేష్ శెట్టి,ల్యాబ్ టెక్నీషియన్స్ రమేష్, కార్తీక్, లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్, మే నెలల్లో 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు

- వడగాలులు పెరిగే అవకాశం
- వెల్లడించిన వాతావరణశాఖ



**టి మీడియా, మార్చి 1, హైదరాబాద్ బ్యూరో :**
వేసవి సీజన్ ప్రారంభమైంది. ఈ ఏడాది వేసవి సీజన్ ఎలా ఉండబోతుందనే అంశాలపై భారత వాతావరణ శాఖ నివేదిక విడుదల చేసింది. మార్చి, ఏప్రిల్, మే మాసాల్లో ఎండల తీవ్రత సాధారణం కంటే ఎక్కువగా ఉంటుందని ఐఎండీ తెలిపింది. 90 రోజుల వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలతో పాటు ఏడు రోజుల పాటు రాష్ట్రమంతటా తీవ్ర స్థాయిలో వడగాల్పులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు చెప్పారు. దక్షిణ, మధ్య తెలంగాణతో పాటు హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతాయని ఆయన వివరించారు. దక్షిణ తెలంగాణలో ఉక్కపోతే : దక్షిణ తెలంగాణలో ఎండ తీవ్రత సాధారణ స్థాయి కంటే పెరిగే అవకాశం ఉందని వివరించింది. మధ్య తెలంగాణతో పాటు, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో సాధారణ స్థాయి కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలున్నాయని ఐఎండీ అధికారి ధర్మరాజు తెలిపారు. రాత్రిపూట కూడా దక్షిణ, ఉత్తర తెలంగాణలో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశాలున్నాయని అంచనా వేశారు. మార్చి చివరి రెండు వారాలు ఎండ తీవ్రత పెరిగే అవకాశం ఉందని ఐఎండీ అధికారి ధర్మరాజు వివరించారు. ఏప్రిల్, మే, నెల వచ్చేసరికి 44 నుంచి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. మార్చి, ఏప్రిల్?, మే ఈ మూడు నెలల వ్యవధిలో తెలంగాణలో నాలుగు నుంచి ఏడు రోజుల పాటు వడగాలులు వీచే అవకాశం ఉంది. దక్షిణ తెలంగాణకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఉత్తర తెలంగాణలో రాత్రి పూట కనిష్ఠ ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం దీనివల్ల రెండింటి వ్యత్యాసం వల్ల పగటి పూట ఉక్కపోతతో అసౌకర్యంగా ఉండే వాతావరణం ఉంటుంది ( ధర్మరాజు, వాతావరణశాఖ అధికారి).

**తెలంగాణలో వడగాల్పుల ప్రభావం**
గత 125 ఏళ్ల దీర్ఘకాలిక సమాచారం పరిశీలించినప్పుడు ఫిబ్రవరిలో దక్షిణ భారత దేశమంతాకూడా గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కంటే ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగినట్లుగా తెలుస్తోందని వాతావరణశాఖ తెలిపింది. మార్చి నెలలో వడగాలుల తీవ్రత ఉంటుందని వివరించింది. 5 నుంచి 7 రోజుల వరకు కూడా వడగాల్పుల తీవ్రత రాష్ట్రమంతటా ఉండే అవకాశం ఉంటుందని వాతావరణ అధికారి ధర్మరాజు తెలిపారు.

### రోడ్డు రోలర్‌ను చోరీ చేసి

## స్క్రాప్ కింద అమ్మేశారు

**టి మీడియా, మార్చి 1, మహబూబాబాద్ :**



కార్లు, లారీలు, బైకులు, బంగారు ఆభరణాలు, సెల్ ఫోన్ల చోరీ చూస్తుంటాం, ఎందుకంటే వీటిని సులభంగా తీసుకెళ్లొచ్చు, లేదంటే వేగంగా తీసుకెళ్లొచ్చు. కానీ ఈ వెరైటీ కేటుగాడు తన రూటే సపరేటు అంటూ ఏకంగా రోడ్డు రోలర్?నే అపహరించి స్క్రాప్ దుకాణంలో విక్రయించాడు. వారం రోజుల క్రితం జరగిన ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. బాధితుడు చెప్పిన వివరాల ప్రకారం.. ఎస్కే బడేమియా తన ఇద్దరు కుమారులు ఖాదర్, కరీంలతో కలిసి ఉమ్మడిగా స్క్రాప్ దుకాణం నడుపుకున్నారు. ఈ నెల 24న ఓ వ్యక్తి నాగపూర్?కు చెందిన మోహన్ మిశ్రా పేరుతో ఉన్న రోడ్ రోలర్?ను అమ్ముతానని వచ్చాడు. రోలర్ మధ్యలో ఆగిపోయిందని మీరు వచ్చి చూసుకోండని చెప్పడంతో షాపులో ఉన్న కరీం బండిని పరిశీలించాడు. తరువాత జేసీబీ సాయంతో స్క్రాప్ దుకాణం వద్దకు తరలించారు. రూ.2 లక్షల 19 వేల రూపాయలకు డీల్ కుదిరింది. డబ్బులు తీసుకున్నాక తన వద్ద ఇలాంటి మరో 2 రోడ్డు రోలర్లు ఉన్నాయని నిందితుడు చెప్పాడు. తాను సెంట్రల్ రైల్వేలో సివిల్ ఇంజినీర్?గా చేస్తున్నానని ఇలాంటి స్క్రాప్ వస్తే తక్కువ ధరకు మీకే విక్రయిస్తానని చెప్పి, తన నెంబర్ మిస్స్‌డ్ కాల్ ఇచ్చి మరీ వెళ్లిపోయాడు. మరుసటి రోజు షాపు యజమానికి ఖమ్మం నుంచి ఓ ఫోన్ కాల్ వచ్చింది. ఫోన్ చేసిన వ్యక్తి తన పేరు భిక్షం రెడ్డి అని రోడ్డు రోలర్ యజమానినని చెప్పాడు. తన బండి చోరీకి గురైందని, దానిని మీరెలా కొంటారని విరుచుకుపడ్డారు. మీపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించడంతో దుకాణ యజమానులు తాము మోసపోయామని లబోదిబోమంటున్నారు.

## భార్య వివాహేతర సంబంధానికి బలైపోయిన యువ డాక్టర్

**టి మీడియా, మార్చి 1, వరంగల్:**



భార్య వివాహేతర సంబంధానికి భర్త బలైపోయాడు. వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని సుపారీ ఇచ్చిమరీ భర్తపై ఎటాక్ చేయించింది భార్య. వరంగల్‌లో తీవ్ర సంచలనం సృష్టించిన ఈ కేసులో యువ డాక్టర్ ప్రాణాలు కోల్పోయాడు. తీవ్రగాయాలతో 8 రోజులుగా మృత్యు వుతో పోరాడిన యువ డాక్టర్ శనివారం కన్నుమూ శాడు.. గతనెల 20న సుమంత్ రెడ్డిపై దాడి జరగ గా.. 8 రోజుల నుంచి సుమంత్ ఎంజీఎం ఆసుప త్రిలో చికిత్స పొందుతున్నాడు.. ఈ క్రమంలో శనివా రం డాక్టర్ మరణించినట్లు వైద్యులు ప్రకటించారు.

### అసలేం జరిగిందంటే..

గతనెల 20న వరంగల్ - భట్టుపల్లి ప్రధాన రహదారిపై డాక్టర్ సుమంత్‌రెడ్డి కారును అడ్డగించి.. ఇనుప రాడ్లతో ఎటాక్ చేశారు ముగ్గురు దుండగులు. కారులో నుంచి కిందకి లాగి విచక్షణారహితంగా దాడి చేశారు. తీవ్ర గాయాలతో రోడ్డుపై పడివున్న సుమంత్‌రెడ్డిని గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు స్థానికులు. కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతోన్న సుమంత్‌ని ఆస్పత్రికి తరలించారు పోలీసులు. అయితే, పోలీసుల దర్యాప్తులో విస్తుపోయే నిజాలు బయటికొచ్చాయి. భార్యే.. సుమంత్‌పై ఎటాక్ చేయించిందని తెలుసుకుని అవాక్కయ్యారు. ఈ కేసులో సుమంత్‌రెడ్డి భార్య ఫ్లోరా మరియాతోపాటు ఆమె ప్రియుడు శామ్యూల్.. సహకరించిన ఏఆర్ కానిస్టేబుల్ రాజ్‌కుమార్‌ను అరెస్ట్ చేశారు. దాడి జరిగిన ఐదు రోజుల్లోనే నిందితులను అరెస్ట్‌చేసి రిమాండ్‌కి తరలించారు పోలీసులు. అయితే, భార్యే.. భర్తను దారుణంగా చంపించడం వరంగల్‌లో సంచలనంగా మారింది. సుమంత్‌రెడ్డి - ఫ్లోరా మరియాకు 2016లో పెళ్లయింది.. సంగారెడ్డిలో ఉన్నప్పుడు జిమ్ ట్రైనర్ శామ్యూల్‌తో ఫ్లోరా మరియాకి ఏర్పడిన పరిచయం.. వివాహేతర సంబంధానికి దారి తీసింది. దాంతో, భర్తను అడ్డుతొలగించుకుంటే.. ప్రియుడితో కలిసి ఉండొచ్చని.. సుమంత్‌రెడ్డి మర్డర్‌కి ప్లాన్ చేసింది మరియా. మర్డర్ చేసి రోడ్డుప్రమాదంగా చిత్రీకరించాలని ప్లాన్-ఎ ప్లాన్-బి రెడీ చేసుకున్నారు. అయితే, యాక్సిడెంట్ చేసి చంపాలన్న ప్లాన్ వర్కవుట్ కాకపోవడంతో ప్లాన్-బి అమలు చేశారు. చివరికి, ఫ్లోరా మరియా.. పాపం పండి ఇప్పుడు జైలు ఊచలు లెక్కబెడుతోంది. మరియాతోపాటు ఆమె ప్రియుడు శామ్యూల్, వాళ్లకు సహకరించిన హెడ్ కానిస్టేబుల్ రాజ్‌కుమార్‌ను కటకటాల వెనక్కినెట్టారు పోలీసులు.